



# కరపత్రం

SINCE 2014

శనివారం ఫిబ్రవరి 01 2025 సంపుటి :0 సంచిక : 111 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


# ఉస్మానియా కొత్త ఆస్పత్రికి సీఎం రేవంత్ భూమి పూజ

- హైదరాబాద్ గోషామహల్ పోలీస్ గ్రౌండ్ లో కొత్త ఉస్మానియా హాస్పిటల్ బిల్డింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు.
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ శాంతికుమారి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ,ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉస్మానియా హాస్పిటల్ అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం జరగనుంది. రాబోయే వందేండ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని 26 ఎకరాల విస్తీర్ణంలో, రెండువేల బెడ్స్ సామర్థ్యంతో ఈ కొత్త హాస్పిటల్ ను నిర్మించనున్నారు. పాత హాస్పిటల్ లో లేని అధునాతన సౌకర్యాలను ఈ కొత్త హాస్పిటల్ లో అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.2,400 కోట్లతో 14 అంతస్తుల్లో ఉస్మానియా ఆస్పత్రి భవన నిర్మాణం చేపడుతోంది ప్రభుత్వం

90 డయాలసిస్, హిమోఫిల్ట్రేషన్ సీఆర్ఆర్ టీ మెషిన్లు, 500 బెడ్లతో కూడిన ఐసీయూలు, అత్యాధునిక టెక్నాలజీ, వసతులతో కూడిన మార్చురీ, ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు అందుబాటులో రానున్నాయి. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం అందుబాటులోకి రానుంది. ఫైర్ స్టేషన్, పోలీస్ అవుట్ పోస్ట్ కూడా ఉంటాయి.

## పార్టీ ఫిరాయింపులు.. తెలంగాణ స్పీకర్?పై సుప్రీం కోర్టు సీరియస్



పార్టీ ఫిరాయింపులపై అంశంపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇవాళ (శుక్రవారం, జనవరి 31) సుప్రీం కోర్టులో పార్టీ ఫిరాయింపులపై విచారణ జరిగింది. ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలని ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రశ్నించింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామన్న సమాధానానికి.. "మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత.. రీజనబుల్ టైమ్ అంటే మహారాష్ట్ర తరహా అసెంబ్లీ గడువు ముగిసే వరకా.." అంటూ ధర్మాసనం ప్రశ్నించింది. పేజి 2లో

## భుజంగరావు హార్డ్ డిస్క్‌లో 18 మంది హైకోర్టు జడ్జిల ప్రొఫైల్



# తెలంగాణ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో విచారణ

- తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టు లో విచారణ జరిగింది. 2లో



## హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు నమోదు

హైదరాబాద్‌లో ఓ మహిళకు గులియన్ బారే సిండ్రోమ్ కేసు నమోదైంది. 2లో

హైదరాబాద్: నగరంలో గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) కేసు నమోదైంది. సిద్ధిపేట మండలానికి చెందిన మహిళకు జీబీఎస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధరించారు. బాధితురాలు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో వంద వరకు ఈ కేసులు నమోదైన విషయం తెలిసిందే.

# ఫిబ్రవరి 3వ తేదీ కుంభమేళా ప్రత్యేకత ఏంటీ..

ఆ రోజు పుణ్య స్నానం చేస్తే ఎలాంటి ఫలితం కలుగుతుంది..

- ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా జరుగుతుంది.
- ప్రపంచవ్యాప్తంగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.



జనవరి 13 భోగి పర్వదినాన ప్రారంభమైన కుంభమేళా 45 రోజుల పాటు .. అంటే ఫిబ్రవరి 26 వ తేదీన ముగుస్తుంది. కుంభమేళాలో మొత్తం ఆరు రాజ స్నానాలు జరుగనున్నాయి. ఇవి వరుసగా భోగి, మకర సంక్రాంతి, పుష్య బహుళ అమావాస్య, వసంత పంచమి, మాఘ పౌర్ణమి, మహా శివరాత్రి రోజు జరుగనున్నాయి. ఇప్పటికే మూడు రాజ స్నానాలు ముగియగా నాలుగో రాజస్నానం వసంత పంచమి ( ఫిబ్రవరి 3) వ తేది జరగనుంది.

పేజి 2లో

# నేను కొడితే మామూలుగా ఉండదు..!

## కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు..!



- బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు.
- జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

పేజి 2లో

# సంపాదకీయం

## శతప్రయోగ విజయసీమ

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని చేరుకుంది. బుధవారం ఉదయం జరిపిన నూరవ రాకెట్ ప్రయోగంతో చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్)లో రెండో లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి ఎగసిన భూ సమకాలిక ఉపగ్రహ ప్రయోగవాహక నౌక ఎన్వీఎస్–02 ఉపగ్రహాన్ని విజయ వంతంగా నిర్ణీత కక్ష్య అయిన జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ – జీటీఓలోకి చేర్చింది కొత్త ఏడాది చేపట్టిన తొలి ప్రయోగం నిర్విఘ్నంగా సాగడం శాస్త్రవేత్తల్లో ఆనందం పెంచింది. రోదసిలో చేరిన ఈ తాజా శాటిలైట్‌తో మన 'నావిక్' (నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్)లో విధులు నిర్వహిస్తున్న ఉపగ్రహాల సంఖ్య 4 నుంచి 5కు పెరిగింది. దీని వల్ల మన దేశంతో పాటు మన పొరుగు దేశాలకూ మొబైల్ ఫోన్లలో జీపీఎస్ సహా అనేక సేవల్లో కచ్చితత్వం పెరగనుంది. ఇతర దేశాలన్నీ అమెరికా తాలూకు జీపీఎస్‌పై ఆధారపడితే, భారత్ ఉపగ్రహ ఆధారిత నావిగేషన్‌లో సొంత కాళ్ళపై నిలబడేందుకు చేస్తున్న ఈ కృషి సగటు భారతీయుడి ఛాతీ ఉప్పొంగే క్షణం. సైకిళ్ళు, ఎడ్లబండ్లపై రాకెట్ విడిభాగాలను తరలించిన కాలం నుంచి ఇటీవలే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానించే (డాకింగ్ చేసే) స్థాయికి ఇస్రో చేరడం చిరకాలం చెప్పుకోవా ల్సిన స్ఫూర్తిగాథ. విక్రమ్ సారాభాయ్, సతీశ్ ధవన్ లాంటి దిగ్గజాల తొలి అడుగులతో ఆరంభించి, ఆపైన కలామ్ లాంటి వారి మేధను వినియోగించుకొని అయిదు దశాబ్దాల పైగా సాగించిన ప్రస్థానం చిరస్మరణీయం. 1962లో అణుశక్తి విభాగం కింద ఏర్పాటైన ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రిసెర్చ్ ద్వారా ఇస్రోకు బీజం పడింది. చంద్రుడి మీదకు అమెరికా మానవుణ్ణి పంపిన 1969లోనే ఇప్పుడు మనం చూస్తున్న ఇస్రో స్థాపన జరిగింది. 1972లో ప్రత్యేకంగా అంతరిక్ష శాఖ ఏర్పాటైంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు మన అంతరిక్ష పరిశోధనా సంస్థ అనేక రాకెట్లకు పురుడు పోయడమే కాక, ఇతర దేశాల ఉపగ్రహ ప్రయోగాలలోనూ విశ్వసనీయ భాగస్వామిగా ఎదిగింది. మన ఇస్రో 1979 ఆగస్ట్ 10న తొలిసారిగా ఉపగ్రహ ప్రయోగ నౌక (ఎస్ఎల్వీ–3 ఈ10) ద్వారా ప్రయోగాత్మకంగా రోహిణీ టెక్నాలజీ పేలోడ్‌ను నింగిలోకి పంపిన క్షణాలు ఆ తరంలో చాలామందికి ఇప్పటికీ గుర్తే. అప్పట్లో ఇస్రోతో పనిచేస్తున్న అబ్దుల్ కలామే ఆ ప్రయోగానికి డైరెక్టర్. సదరు ప్రయోగం పాక్షికంగానే విజయం సాధించింది కానీ, ఆ తర్వాత కాలగతిలో అంతరిక్ష ప్రయోగాల్లో మనం అగ్రరాజ్యాలకు దీటుగా ఆరితేరాం. అంకెల్లో చెప్పాలంటే, ఇప్పటి వరకు ఇస్రో 548 ఉప గ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. దాదాపు 120 టన్నుల పేలోడ్‌ను నింగిలోకి పంపింది. అందులో 433 విదేశీ ఉపగ్రహాలకు చెందిన 23 టన్నులూ ఉంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో షార్ కేంద్రం ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలకు వేదికైంది. మూడు చంద్రయాన్‌లు, ఒక మార్స్ ఆర్బిటర్ ప్రయోగం, ఆదిత్య ఎల్1 ప్రయోగం లాంటివి గణనీయమైనవి. కక్ష్యలో పరిభ్రమించే వ్యోమనౌకను భూవాతావరణంలోకి ప్రవేశింపజేసి... భూమి పైకి క్షేమంగా తెచ్చి రికవరీ చేసే 'స్పేస్ క్యాప్సూల్ రికవరీ ప్రయోగం' (ఎస్ఆర్ఈ), అలాగే ఒకే రాకెట్‌తో 104 శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెట్టడం వగైరా ప్రత్యేకంగా చెప్పుకోదగ్గవి. ఇస్రో ప్రయోగించినవాటిల్లో కమ్యూనికేషన్ శాటిలైట్లు, భూ పరిశీలన ఉపగ్రహాలు, మార్గనిర్దేశక (నావిగేషనల్), ప్రయోగాత్మక శాటిలైట్లు అనేకం. ఆ వివరాలు సగర్వంగా తోస్తాయి. రానున్న రోజుల్లోనూ మరిన్ని చారిత్రక ఘట్టాలకు ఇస్రో చోదకశక్తి కానుంది. గగన్‌యాన్‌లో భాగంగా మానవరహిత జి1 ప్రయోగం తొలిసారి చేయనున్నారు. అలాగే, నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్జీఎల్వీ), చంద్రయాన్, శు క్రయాన్ జరగనున్నాయి. ప్రైవేట్ ఉపగ్రహ ప్రయోగాలకు సైతం వేదికగా నిలిచి, అంతరిక్ష వాణిజ్యంలో తగిన వాటా కోసం ప్రయత్నిస్తున్న ఇస్రో మరో రెండేళ్ళలో శ్రీహరికోటలో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనుండడం విశేషం. అలాగే, తమిళనాడులోని కులశేఖరపట్నంలో రెండో ఉపగ్రహ ప్రయోగ కాంప్లెక్స్ సైతం సిద్ధమవుతోంది. భారీ పేలోడ్ లను రోదసిలోకి తీసుకెళ్ళగలిగే ఎన్జీఎల్వీల రూపకల్పనకూ, మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికీ దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చవుతుంది. అంత మొత్తం వెచ్చించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం విశేషం. భారత అంతరిక్ష పరిశోధన, ప్రయోగ రంగానికి ఇది పెద్ద ఊతం. ఇవన్నీ ప్రైవేట్ రంగ రోదసీ ప్రయోగాల్లో ఇస్రో సింహభాగం దక్కించుకోవడానికి ఉపకరిస్తాయి. ఒకప్పుడు అగ్రరాజ్యాలు సాంకేతిక విజ్ఞానాన్ని అందించడానికి నిరాకరించినప్పుడు స్వశక్తితో దేశీయంగా బుడిబుడి అడుగులతో మొదలుపెట్టిన భారత్ దాదాపు అయిదు పదుల ఏళ్ళలో శత రోదసీ ప్రయోగాలు సాగించింది. రానున్న అయిదేళ్ళలోనే రెండో శతం పూర్తి చేసి, మొత్తం 200 ప్రయోగాల మైలురాయికి చేరుకోవడానికి ఉరకలు వేస్తోంది. ఇన్నేళ్ళుగా మన అంతరిక్ష పరిశోధకులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు చూపుతున్న అచంచలమైన నిబద్ధత, అంకితభావానికి మచ్చుతునక ఈ ఇస్రో విజయగీతిక. విశ్వవేదికపై అగ్రరాజ్యాల సరసన అంతరిక్షంలో భారత్ సూపర్ పవర్‌గా ఎదిగిందనడానికీ ఇది ప్రతీక. అనేక ఆర్థిక, సాంకేతిక పరిమితులు ఉన్నప్పటికీ సృజనాత్మకంగా ఆలోచించి, పరిస్థితులకు తగ్గట్లు మనల్ని మనం మలుచుకొంటే గణనీయ విజయాలు సాధ్యమే అనడానికి ఇదే తిరుగులేని రుజువు. 1975లో తొలి ఉపగ్రహం ఆర్యభట్ట ప్రయోగం నుంచి ఆ మధ్య మంగళ్‌యాన్ వరకు ప్రతిసారీ తక్కువ ఖర్చుతో, అంచనాలకు అందని విజయాలు సాధించిన మన శాస్త్రవేత్తల ఘనతకు భవిష్యత్తులోనూ ఆకాశమే హద్దు.

## బడ్జెట్‌లో పేద, మధ్య తరగతికి వరాలు? ప్రధాని మోదీ హింట్!



దిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం వేళ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. రేపటి బడ్జెట్‌లో పేద, మధ్యతరగతితో పాటు మహిళలకు పెద్దపీట వేస్తారన్న అంచనాలు పెంచేందుకు కారణమయ్యాయి. పేదలు, మధ్యతరగతిపై మహాలక్ష్మి కటాక్షం చూపించాలంటూ ఆయన పేర్కొనడం ఇందుకు నేపథ్యం. దీంతో పాటు సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడులు, ఆవిష్కరణలే లక్ష్యంగా దూసుకెళుతున్నామని ఆయన పేర్కొనడంతో ప్రజాకర్షక పథకాలకు ఈసారి పెద్దపీట వేస్తారన్న అంచనాలు నెలకొన్నాయి. వృద్ధికి ఊతం ఇచ్చేలా మధ్యతరగతికి పన్ను ప్రయోజనాలు, మహిళలకు సంబంధించిన పథకాలు ప్రకటించొచ్చన్న ఆశలు రేపాయి.

### మరిన్ని బడ్జెట్ కథనాల కోసం

బడ్జెట్ వచ్చిన ప్రతిసారీ ఆదాయపు పన్ను ఊరట కల్పిస్తారంటూ వేతన జీవుల ఆశగా ఎదురుచూస్తుంటారు. అయితే వృద్ధి నెమ్మదించిన నేపథ్యంలో ఈసారి మార్పులు ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి. కొత్త పన్ను విధానంలో శ్లాబుల సవరణ, స్టాండర్డ్ డిడక్షన్ పెంపు, రిబేట్ పెంపు వంటి అంశాలపై ఉద్యోగులు ఆశపెట్టుకున్నారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలు ఒకవేళ బడ్జెట్‌లో ప్రతిఫలిస్తే మధ్యతరగతికి పెద్ద శుభవార్తే అవుతుంది. మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా పథకాలు ఈసారి బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం ఉందన్న విశ్లేషకులు భావిస్తున్నారు. మహిళలకు నైపుణ్య శిక్షణ కల్పించండంతో పాటు జన్‌ధన్ యోజన, ముద్ర యోజన వంటి పథకాలు కేటాయింపులు పెంచడం వంటివి చేయొచ్చని భావిస్తున్నారు. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ గడువు ఈ మార్చితో ముగియనుండడంతో దాన్ని కొనసాగించడం, లేదా కొత్త పథకాన్ని తీసుకురావొచ్చని భావిస్తున్నారు.

పేదలకు సంబంధించి ఇప్పటికే ఉచిత ఆహార ధాన్యాలు, పీఎంఏవై, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పథకాలు అమలవుతున్నాయి. వీటిని కేటాయింపులు పెంచడంతో పాటు సామాజిక భద్రతను మరింత విస్తరించే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరి ప్రధాని మోదీ వ్యాఖ్యలు బడ్జెట్‌లో ప్రతిబింబిస్తాయా? లేదా? అన్నది మరికొన్ని గంటల్లో తెలిసిపోతుంది.

## ఫిబ్రవరి 3వ తేదీ

## కుంభమేళా ప్రత్యేకత ఏంటీ..

మొదటిపేజీ తరువాయి

వసంత పంచమి రోజున నాలుగో రాజస్నానం ఎందుకు చేయాలి..

పురాణాలు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రహ్మదేవుడి ప్రార్థన వలన సరస్వతి దేవి ఆ రోజున అంటే మాఘమాసం శుద్ధ పంచమి రోజున ( ఈ ఏడాది ఫిబ్రవరి 3) జన్మించింది. సరస్వతి దేవి చదువుల తల్లి.. విద్యకు అధిదేవత అని పండితులు చెబుతారు. ఇక ఈ ఏడాది కుంభమేళా జరుగుతుంది కాబట్టి ఆరోజు పుణ్య స్నాన చేయాలని పురాణాల ద్వారా తెలుస్తుంది. వసంతపంచమి రోజున కుంభమేళాలో పుణ్య స్నానం చేసేవారు ముందుగా నదీమతల్లికి నమస్కరించాలి. తరువాత నదిలో చిటికెడు పసుపు.. కుంకుమ వేయాలి. తరువాత నది ఒడ్డున కొద్దిగా మట్టిని తీసుకొని నమస్కరిస్తూ నదిలోకి ప్రవేశించాలి. తరువాత ఆ మట్టిని దోసెలలో ఉంచి నదిలో కలిపి.. మూడుసార్లు తల మునిగే వరకు మునగాలి.

ఆ తరువాత సూర్య భగవానుడికి అర్ఘ్యం ఇవ్వాలి. ముఖం తూర్పు దిక్కున ఉండే విధంగా నిలబడి దోసెలతో మూడు సార్లు నీళ్లు తీసుకుని వదలాలి. తరువాత నది నుంచి బయటకు వచ్చి.. నదికి నమస్కరించి పసుపు.. కుంకుమ..పూలతో పూజించి.. హారతి ఇవ్వాలి. అరటి దొన్నెలో దీపం వెలిగించి నదిలో వదిలి నమస్కారం చేయాలి. తరువాత పేదలకు.. బ్రాహ్మణులకు శక్తి కొలది దానం చేయాలి.

కుంభమేళాలో వసంత పంచమి రోజు (ఫిబ్రవరి 3) పుణ్య స్నానం చేస్తే చాలా మంచిదని పురాణాలు చెబుతున్నాయి. పిల్లలకు విద్యలో రాణిస్తారు. వసంత పంచమి సరస్వతి దేవి పుట్టిన రోజు.. ఆ రోజు జీవ నదుల్లో సరస్వతి దేవి నిక్షిప్తమై ఉంటుందని పండితులు చెబుతున్నారు. అందుకే నదీమ తల్లికి పూజలు చేసి హారతి ఇవ్వాలి. చదువుకునే పిల్లలకు పుస్తకాలు ... పెన్నులు.. పెన్సిళ్లు పంచి పెట్టాలి.

## భుజంగరావు హార్డ్ డిస్క్‌లో 18 మంది హైకోర్టు జడ్జిల ప్రొఫైల్

మొదటిపేజీ తరువాయి

= ఏసీబీ కోర్టులోని ఓ జడ్జి సహా ఓ మహిళా జడ్జి ఇన్ఫర్మేషన్

= ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో కీలక అంశాలు

= ఖమ్మం జిల్లాకు చెందిన జడ్జి, ఆయన భార్య ఫోన్ ట్యాప్

= 2023 నవంబర్ 15 నుంచి 30 వరకు 415 ఫోన్లు ట్యాప్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక అంశాలు వెల్లడయ్యాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న భుజంగరావు కంప్యూటర్ లో 18 మంది హైకోర్టు జడ్జిల ప్రొఫైల్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఫోరెన్సిక్ అధికారులు సిట్ కు నివేదిక అందజేశారు. వీరితో పాటు నాంపల్లి ఏసీబీ కోర్టుల్లోని ఓ జడ్జితో పాటు మరో మహిళా న్యాయమూర్తి సమాచారం కూడా ఉందని తెలుస్తోంది.

నిందితుడు భుజంగరావు కంప్యూటర్ లో వివిధ రాజకీయ పార్టీల సమాచారం ఉంది. ఇటీవల హైకోర్టు నుంచి బదిలీపై, ప్రమోషన్ పై వెళ్లిన జడ్జీల ఇన్ఫర్మేషన్ కూడా ఉండటం గమనార్హం. వీటి ఆధారంగా నిందితులపై బీఎన్ఎస్ 85 కింద కేసు నమోదు చేసి వాళ్ల స్థిర, చరాస్తులన్నీ జప్తు చేసే అవకాశం ఉందని సమాచారం. 2023 నవంబర్ 15 నుంచి 30 వరకు 415 ఫోన్లు ట్యాప్ అయినట్టు ఫోరెన్సిక్ సిట్ కు ఇచ్చిన రిపోర్టులో పేర్కొంది.

## నేను కొడితే మామూలుగా ఉండదు..!

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు.

కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

## హైదరాబాద్‌లో గులియన్ బారే సిండ్రోమ్ కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో గులియన్ బారే సిండ్రోమ్ కేసులు నమోదవడం ఆందోళనకు గురిచేస్తోంది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్ కారణంగా బలహీన రోగనిరోధక శక్తి కలిగిఉన్న వ్యక్తులు ఈ జీబీఎస్ బారినపడే అవకాశాలు ఉంటాయని వైద్యులు వెల్లడించారు. శరీరానికి సోకిన ఇన్ఫెక్షన్‌కు ప్రతిస్పందించే రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున నరాలపై దాడి చేసే అరుదైన పరిస్థితి ఇది. ఆ రుగ్మత బారినపడిన వారికి ఒళ్లంతా తిమ్మిరిగా అనిపించడం, కండరాలు బలహీనంగా మారడం, డయేరియా, పొత్తికడుపు నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఆ బ్యాక్టీరియా సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, జీబీఎస్ అంటువ్యాధి కాదని, చికిత్సతో నయం చేయొచ్చని వైద్యులు వెల్లడించారు.

## తెలంగాణ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో విచారణ



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైసీలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని గతేడాది మార్చిలో చెప్పినా ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని తెలిపారు.

ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టుకు తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునేందుకు ఎమ్మెల్యేలకు స్పీకర్ తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఆయన గుర్తుచేశారు. ఎంత సమయం కావాలో స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని ముకుల్ రోహత్గీకి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. అనంతరం తదుపరి విచారణను వారం రోజులకు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## పార్టీ ఫిరాయింపులు.. తెలంగాణ స్పీకర్‌పై సుప్రీం కోర్టు సీరియస్



మొదటిపేజీ తరువాయి

పార్టీ ఫిరాయింపులపై ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారో చెప్పాలని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనికి న్యాయవాది ముకుల్ రోహత్గీ సమాధానంగా తెలంగాణ స్పీకర్ ను అడిగి నిర్ణయం చెబతామని తెలిపారు. తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా వేసింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 01 2025



జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారు

# మెట్ పల్లి మార్కెట్ లో పసుపు కోనుగోల్లు ప్రారంభం





**– ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**–కాడి రకం 12,666, గోల రకం10,666 పలికిన ధరలు**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని జాతీయ వ్యవసాయ మార్కెట్ యార్డు లో శుక్రవారం పసుపు కోనుగోల్లు ప్రారంభమైయ్యాయి. మార్కెట్ కు చెందిన పలువురు అడ్తిదారులు దుకాణలను ప్రారంభం చెయ్యగా పలువురు రైతులు పసుపు తిసుకోని వచ్చి విక్రయాలు చేసుకున్నరు. కాడి గరిష్ట రకం ధర 12,666,కనిష్ట రకం ధర 7 వేలు, గోల కనిష్ట రకం ధర10,666,గరిష్ట 7 వేలు,చుర కోమ్ము కనిష్ట ధర 10122,గరిష్ట ధర 9,566 ధరలు పలికాయి అనతరం ఎస్.ఎం.సి చైర్మన్ శ్రీ కూన గోవర్ధన్ గారిని పలువురు అడ్తి దారులు, ఖరిద్ దారులు శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ లు పుల్లూరి నవీన్, అనంతరెడ్డి ,గంగాధర్ గారలు.వ్యాపారస్తులు పుల్లూరి రాములు ,మహాజన్ నర్సింలు, జెట్టి లింగం, సామ బుచ్చయ్య,ఎల్మి శంకరయ్య, పుల్లూరి సతీష్, గుంటుక రవి, మహాజన్ శివకుమార్, ముక్క హరీష్, గోపిడి శ్రీనివాస్ రెడ్డి,ఎల్మి రవి మార్కెట్ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

... అంకతి భరత్ సౌజన్యంతో

# ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి



**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

గద్దర్ తో గోదూర్ గ్రామానికి దశాబ్దాల అనుబంధమున్నది.గద్దర్ ప్రజా నాట్య మండలి స్థాపించిన తొలి రోజుల్లో గోదూర్ గ్రామానానికి వచ్చి తన ప్రదర్శనతో విప్లవ చైతన్యాన్ని రగిలించిన పాత రోజులు గ్రామస్తులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు.అప్పటి యువతరం గద్దర్ ప్రభావంతో విప్లవ భావాల వైపు ఆకర్శించబడ్డారు.నిన్న గద్దర్ జయంతి సందర్భంగా ఆ జ్ఞాపకాలను గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోధూరు గ్రామంలో కళాశక్తి గోధూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి నిర్వహించారు. అనతరం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా గద్దర్ పోరాట స్పూర్తిని, భావజాలాన్ని,ఆట పాటలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశక్తి కళాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిమళలిస్తున్న మానవత్వం



**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నేరెళ్ళ హేమలత – దేవేంధర్ లు అందచేస్తున్న తమ ఊరి అడ్డబిడ్డకు “నేరెళ్ల వారి కళ్యాణ కానుక” ను శుక్రవారం దూదేకుల రాజమహమ్మద్ – సమ్రీన్ దంపతుల కుమార్తె రేష్మ వివాహనికి రూ. 5016/– చెక్కును బోడ నవీన్ చేతుల పైన అందచేశారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరేళ్ళ దేవేంధర్, మెండీ కిరణ్, రాజేశుని శ్రీనివాస్, హైమద్, రహీమ్, రజక్, రియాజ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.ఇది 70 వ పెళ్లి కానుక అని శ్రీ దేవేందర్ గారు తెలియ జేసారు.

# ఉద్యమ భాస్కరునికి శుభాకాంక్షలు

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**




ఈరోజు శ్రీ బసురాది భాస్కర్ యాదవ్ గారి పుట్టినరోజు అని, సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తెలంగాణ ఉద్యమ యోధుడని, తెలంగాణ సాధన కొరకు అలుపెరుగని పోరాటం చేశాడని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భాస్కర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు అందించారు. ఉద్యమ సమయంలో తోపులాటలో తన చెయ్యి కూడా విరిగింది, అయినా ఉద్యమాల్లో పాల్గొనడం ఆపలేదని అన్నారు. టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ గా ఉండి గ్రామ గ్రామాన టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేశాడని అన్నారు. అంతేకాకుండా టిఆర్ఎస్ గవర్నమెంట్ ఏర్పడ్డ తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ గా, తర్వాత గ్రంధాలయ చైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వహించాడని తెలియజేసారు.

ప్రస్తుతం మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నారని తెలియజేసారు. బిఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఎదిగిన భాస్కర్ యాదవ్ గారికి ఇంకా ఎన్నో పదవులు దక్కాలని ఆకాంక్షిస్తూ మైసిరెడ్డిపల్లి విలేజ్ ప్రెసిడెంట్ దాత ప్రణీత్. కోనాయిపల్లి విలేజ్ ప్రెసిడెంట్ గుంటి దీపక్, నూతనకల్ విలేజ్ ప్రెసిడెంట్ చిన్నల్ల భాస్కర్ లు సంయుక్తంగా శ్రీ భాస్కర్ యాదవ్

# ఏవియన్ స్పోర్ట్స్ మీట్ లో పుల్లెల గోపీచంద్




**భాస్కర్ కిల్లి, ఖైరతాబాద్ జోన్ కరపత్రం ప్రతినిధి**



జనవరి 31 వ తేదీన గచ్చిబౌలి లోని బాలయోగి స్టేడియం లో ఏ.వి.యన్ విడా ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క స్పోర్ట్స్ మీట్ జరిగింది.ఈ కార్యక్రమానికి ఏ.వి.యన్ విద్యాసంస్థల చైర్మన్,తెలంగాణ ఎం.ఎల్.సి శ్రీ ఏవియన్ రెడ్డి గారు, భారత బ్యాడ్ మింటన్ టీమ్ చీఫ్ కోచ్ పద్మ భూషణ్ శ్రీ పుల్లెల గోపీచంద్ గారు, ఇబ్రాహీం పట్నం ఎం.ఎల్.ఎ శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పబ్లిక్ స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజ్ లు నడుపుతున్న ప్రతిష్ఠాత్మక ఏవియన్ విద్యాసంస్థలు క్వాలిటీ విద్యతో పాటు మానసిక శారీరక వికాసాన్ని అందించడం హర్షనీయమని శ్రీ పుల్లెల గోపీచంద్ అన్నారు.శ్రీ ఏవియన్ రెడ్డి గారి విద్యాసంస్థలు విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాలు అందిస్తున్నాయని శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారన్నారు.ఉత్తమ విద్యా భోదనకు అహరహం శ్రమిస్తున్న టీచింగ్ స్టాఫ్ పాటు, ఆటలతో తగిన శారీరక వికాసానికి తోడ్పడుతున్న పీటీఐలు, విద్యార్థుల సేవలో సంరక్షణలో నిరంతరం అంకిత భావనతో పనిచేస్తున్న సబ్ స్టాఫ్ కు శ్రీ ఏవియన్ రెడ్డి గారు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ ఎల్.బి నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి రంజని పాల్గొన్నారు.

# మురళీధర్ గారి ఉద్యోగ విరమణ





**భాస్కర్ కిల్లి, ఖైరతాబాద్ జోన్**

నిజామాబాద్ వాస్తవ్యుడు శ్రీ సామల మురళీధర్ గారు 33 సం. ల సర్వీస్ పూర్తి చేసుకుని నిన్న పదవీ భాద్యతలు నుండి రిటైర్ అయ్యారు.ఈ సందర్భంగా ఎర్ర మంజిల్, జలసౌధ లోని ఇరిగేషన్ అండ్ క్యాడ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లో ఈఈ గా నిన్న జనవరి 31 వ తేదీన రిటైర్మెంట్ జరిగింది.ఈ కార్యక్రమానికి సిఇ లు, ఈఈ లు,డిప్యూటి ఈఈ లతో పాటు జలసౌధ లోని చిన్నా పెద్ద అధికారులు హాజరయ్యారు.ఇరిగేషన్ శాఖలో వివిధ హెూదాల్లో శ్రీ మురళీధర్ గారి సేవలను అధికారులు ప్రశంసించారు.వృత్తిగత జీవితంలో సమర్థంగా విధులు నిర్వహించిన మురళీధర్ గారు వారి వ్యక్తిగత జీవితంలో సుఖ సంతోషాలతో గడపాలని,దేవుడు ఆయురారోగ్యాలు అందించాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ అనిల్ కుమార్ గారు శుభాకాంక్షలు అందించారు.

# రైతుబిడ్డకు పసుపు బోర్డ్ భాద్యతలు

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

నిన్నటి రోజు న్యూఢిల్లీలో జాతీయ పసుపు బోర్డు మొదటి అధ్యక్షుడిగా శ్రీ పల్లె గంగారెడ్డి గారు బాధ్యత స్వీకరించారు. నిజామాబాద్ ఎం.పి శ్రీ ధర్మపురి అరవింద్ గారి సమక్షంలో శ్రీ గంగారెడ్డి గారు పదవీ భాధ్యతలు స్వీకరించారు. శ్రీ గంగారెడ్డి గారికి ఆర్మూర్,నిజామాబాద్ తో పాటు మొత్తం తెలంగాణ రైతాంగం శుభాకాంక్షలు అందించారు. శ్రీ గంగారెడ్డి గారు అలుపెరుగని రైతు నాయకుడని, నిస్వార్ధంగా రైతు లోకానికి సమాజానికి సేవలు అందించిన నాయకుడని నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గంలోని రైతులు పార్టీలకు అతీతంగా గంగారెడ్డి గారి భాధ్యత స్వీకరణ పట్ల హర్షం వ్యక్తం చేసారు.శ్రీ గంగారెడ్డి గారికి కోరుట్ల నియోజక వర్గ బిజెపి కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలియజేసారు.



# తెలంగాణ ఆర్థిక సంక్షోభం

**బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ గారు మాట్లాడారు.**

**హైదరాబాదు జనవరి 31 కరపత్రం**

**తెలంగాణ ఆర్థిక సంక్షోభం - ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి.అని**

తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.

**రాష్ట్ర ఖజానా ఖాళీ - ఉద్యోగుల జీతాలకూ సమస్యే..అని**

రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజరారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తూ, త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక ఆదాయ వనరులను సమకూర్చుకునే విషయాన్ని కూడా పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత బడ్జెట్ వివరాలను గమనిస్తే.. పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, బయట నుంచి వచ్చే అప్పులన్నీ చూసకుంటే.. నికరంగా తగ్గకుండా వచ్చేది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న గ్రాంట్ల ద్వారానేనని పక్కాగా తెలియజేశారన్నారు

కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం పొందాలని చూస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన భూముల ద్వారా కొత్త అప్పులు ఇవ్వకుంటే.. తమ బ్యాంకులలో ప్రభుత్వ అకౌంట్లను తప్పించి, డిపాజిట్లు తీసేస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలనుకోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు %-% ప్రజాధనం దుర్వినియోగం

కాంగ్రెస్ ప్రభుత్వం 35 కొత్త కార్పొరేషన్లకు రాజకీయ నియామకాలు చేసింది. ఈ నియామకాల కారణంగా కొత్తగా ఆఫీసులు, సలహాదారులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు, గౌరవ వేతనాలతో భారం ఖజానాపై పడింది. ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడంపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడిందని

**దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం: అన్నారు**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం లేదా సంక్షేమ పథకాల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అనవసరం. రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు, కానీ ప్రభుత్వం భారీ వ్యయాలకు పాల్పడుతోందని ఎన్వీఎస్ఎస్ మండిపడ్డారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయాలనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉంది. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల ఆస్తులేమో పెరిగిపోతున్నాయని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను ఆపాలంటే, ఖజానా గుల్లకాకుండా చూడాలని, ఆదాయ వనరులను సరిగ్గా ఖర్చుపెట్టాలని, రానున్న 2-3 నెలలు చాలా క్లిష్టమైనవని ఆయన సూచించారని

**పెట్టుబడుల ఆహ్వానం - కేవలం మాటల మూటలే :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాల్లేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడకపోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ నియామకాలను రద్దు చేసి, దుబారా ఖర్చులను ఆపాలి. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారన్నారు

## రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో బీసీ కమిషన్ సమావేశం

**ఉమ్మడి జిల్లా పర్యటనలో పలు కులాల పేరు మార్పు అభ్యంతరాలు తదితర వాటిపై చర్చ**

**సెంట్రల్ ఓబీసీ లిస్ట్ లో లేని 40 కులాలను సెంట్రల్ ఓబీసీ లో చేర్చే విధంగా మరోసారి కేంద్రానికి ప్రతిపాదనలు**



**హైదరాబాదు జనవరి 31 కరపత్రం**

రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో భేటీ అయ్యారు. ఇప్పటికే బీసీ కమిషన్ 10 ఉమ్మడి జిల్లాల పర్యటన తరువాత వచ్చిన విజ్ఞప్తుల మేరకు కొన్ని కులాల పేర్లు మార్పు మరియు ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించిన తరువాత వచ్చిన అన్ని అంశాలను బిసి కమీషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మీ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి తో కలిసి అన్ని విషయాలు సవివరంగా చర్చించినారు. వివిధ విజ్ఞప్తులను వాటి పర్యవసానాలను మంత్రి గారితో కూలంకషంగా చర్చించడం జరిగింది. సెంట్రల్ ఓబీసీ లిస్ట్ లో లేని 40 కులాలను సెంట్రల్ ఓబీసీ లస్ట్ లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మరోసారి ప్రతిపాదన పంపాలని నిర్ణయించటం జరిగింది.బిసిల అభ్యున్నతికి కమీషన్ మంత్రిత్వ శాఖ చర్చలు జరిపి కొన్ని కీలక అంశాలతో ముందుకు పోవాలని నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్ గారు , మెంబర్ సెక్రటరీ బాల మాయాదేవి గారు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను కేసీఆర్- మాయమాటలు చెప్పి చీటింగ్ చేసిండు.

**జగ్గారెడ్డి... టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్**




**హైదరాబాద్ జనవరి 30 కరపత్రం**

4 కోట్ల తెలంగాణ ప్రజల జీవితాలను కేసిఆర్ బజారు పాలు చేసిండని
లక్షల కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టి పోయారని
కేసీఆర్ తప్పులనీ మీరు చేశారు.
మీరు చేసిన తప్పులను ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం సరిచేసుకుంటూ వస్తుందన్నారునువ్వు చేసిన అప్పుల వడ్డీ కట్టుకుంటూ, పథకాలు అమలు చేస్తూ, ప్రజా పాలనా చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్.అనితెలంగాణ ప్రజలను కేసీఆర్- మాయమాటలు చెప్పి చీటింగ్ చేసిండు.10 ఏళ్లు కేసిఆర్ సిఎం గా చేసి ప్రజలకు జవాబుదారు గా లేదని10 ఏళ్లు బాధ్యత లేని పరిపాలన చేసింది బీఆర్ఎస్‌లి కేసీఆర్ నువ్వు కొట్టేది ఏందీ.. మేము నిన్ను దట్టి కొడుతాముకేసీఆర్ సిసనల్ పొలిటిషయాన్ ఐపోయ్యడు కేసీఆర్ 5 లక్షల మందితో సభ పెడితే... మేము 5 లక్షల 1వెయ్యి మందితో పెడుతాము సిఎం రేవంత్ రెడ్డి ఏమి తక్కువ కాదు 5లక్షల ఒకవేయ్యి మందితో సభ పెడుతాడు.లేదా రాహుల్ గాంధీ చెబితే నేను కూడా సభ పెట్టడానికి సిద్ధంలిఅన్నారుకేసీఆర్ నువ్వు 5 లక్షల మందితో నువ్వు సభ పెట్టి మొగోడివి అనిపించుకో మేము 5లక్షల ఒక వెయ్యి మందితో సభ పెట్టి మొనగాళ్ళకు మొనగాళ్ళమని అనిపించుకుంటాము
రేవంత్ రెడ్డి ఏడాది కాలం లో సెక్రటేరియట్ లో 200 సమీక్షలు చేసిండని
ఏడాది లో రేవంత్ 100 సమావేశాలు నిర్వహించాడులి
కేసీఆర్ ది పట్టాలు తప్పిన పరిపాలనుఆ తప్పిన పట్టాలను ఎక్కించిన పరిపాలన రేవంత్ రెడ్డి దన్నారు


## జిల్లా అధ్యక్ష ఎన్నికలకు బిజెపి గ్రీన్ సిగ్నల్

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

తెలంగాణలోని బీజేపీ నాయకులకు ఆ పార్టీ అధిష్టానం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని 27 జిల్లాల బీజేపీ అధ్యక్షుల ఎన్నికకు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీజేపీ జిల్లా అధ్యక్షుల ఎంపికపై సునీల్ బన్సల్, అరవింద్ మీనన్, కిషన్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారులతో నిన్న జూమ్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసింది. శనివారం నామినేషన్ల స్వీకరణ, ఆదివారం జిల్లా అధ్యక్షుల ప్రకటన చేయనున్నట్లు ప్రకటించింది.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**హైదరాబాద్, కుత్బుల్లాపూర్ జనవరి 31 కరపత్రం**

125 - గాజుల రామారం డివిజన్ గాజుల రామారం గ్రామం నందు షాపూర్ నగర్ మరియు గాజుల రామారం ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ.... వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్,చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, చందు సుంకరి, వహీద్, వెంకటేష్, బద్రి, నారాయణ, గౌస్, ప్రసాద్, గాజులరామారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు పవన్ గుప్తా,శేకర్, ప్రభాకర్,జగదీష్, సంతోష్, హర్ష,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అకాడమీలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ

**హైదరాబాద్ జనవరి 31 కరపత్రం**

బండ్లగూడలోని ఎక్సైజ్ అకాడమీలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్మసిక తనిఖీ చేశారు. మంత్రి వెంట ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, అబ్కారీ శాఖ కమిషనర్ చేవ్వూరు హరికిరణ్ ఉన్నారు. అకాడమీ డైరెక్టర్ అజయ్ రావు, ఇతర అధికారులు మంత్రి జూపల్లికి స్వాగతం పలికారు. అకాడమీ పనితీరును అధికారులు మంత్రికి వివరించారు. అకాడమీ అంతా కలియతిరిగిన మంత్రి ఆయా విభాగాల పనితీరు తెలుసుకున్నారు. అనంతరం



ప్రస్తుతం అకాడమీలో శిక్షణ పొందుతున్న 129 మంది మంది మహిళా ట్రైనీ కానిస్టేబుళ్లతో సంభాషించారు. శిక్షణ తరగతుల్లో చెప్పుతున్న పాఠాలు, ఫిజికల్ ట్రైనింగ్ గురించి చర్చించారు. అకాడమీలో భోజనం ఎలా ఉందని, నీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. అకాడమీలో అందుతున్న సేవలు, అక్కడి సౌకర్యాలు , శిక్షణ తరగతులు, ఇతర అంశాల
గురించి శిక్షణ పొందుతున్న ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్స్ ను అడిగి తెలుసుకున్నారు.

ట్రైనీలను ఉద్దేశించి మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న పోటీని తట్టుకుని.. మీరంతా ఎంతో కష్టపడి, స్వయంకృషితో ఈ ఉద్యోగానికి ఎంపికయ్యారని అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రైనీ కానిస్టేబుళ్లకు సూచించారు. సమాజానికి మేలు చేసేలా సేవలు అందించాలని, అంకితభావంతో పని చేయాలని కోరారు. సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, సారా అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి, వాటి బారి నుంచి యువతను కాపాడేందుకు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఉద్బోధించారు. మాదకద్రవ్యాల సరఫరా, వినియోగించే వారి సమాచారాన్ని తెలుసుకోవడం ద్వారా, వాటి మూలాల నుంచి అరికట్టాలని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేస్తున్నదని అన్నారు. ఎక్సైజ్ అకాడమీలో సౌకర్యాలు బాగున్నాయని, రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

## కుంభకర్ణుని లాగ పామ్ హౌస్ లో పండుకున్నాడు

**సీఆర్ వ్యాఖ్యలకు ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్**

**హైదరాబాదు జనవరి 31 కరపత్రం**

కేసీఆర్ ఇన్ని రోజులు కుంభకర్ణుని లాగ పామ్ హౌస్ లో పండుకుండని కేసీఆర్ పంచాయితీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే పామ్ హౌస్ నుండి బయటకు వస్తా అంటుండు.కేసీఆర్ ను పదే పదే మాట్లాడించాలని కుటుంబంలో ప్రయత్నం చేస్తున్నారని రాబోయే రోజుల్లో అన్ని బయట పెడతాం అన్నారు.కేసీఆర్ గంభీర స్వరం తో మాట్లాడుతున్న అంటుండని చేసిన పొరపాటుకు చింతిస్తూ పామ్ హౌస్ ఉండు.మహేష్ బాబు డైలాగ్ లాగ సీఎం రేవంత్ రెడ్డి దెబ్బకు కేసీఆర్ మైండ్ బ్లాక్ అయి పామ్ హౌస్ కు పరిమితం అయ్యాడన్నారు కొంగరమల్లయ్య సామెత లాగ కేసీఆర్ మాట్లాడుతుండని రాష్ట్రంలో ప్రజలు తిరస్కరించిన ప్రతిపక్ష పాత్ర పోషించమని ప్రజలు అవకాశం ఇచ్చారు. కైలాసంలో పెద్ద పాములగా మింగి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా మిగిల్చి పామ్ హౌస్ లో పండుకుండన్నారు.కేసీఆర్ బసవేశ్వర్, సంగమేశ్వర గురించి మాట్లాడుతుండని కాళేశ్వరం గురించి ఎందుకు మాట్లాడటం లేదు.పదుమూడు నెలల్లో రైతులకోసం 61 వేల కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని గాడిన పెడుతుండు.పది ఏండ్లు ప్రజా వ్యతిరేక పాలన చేస్తే ఇందిరమ్మ రాష్ట్రంలో ఒకోకటి అమలు చేసుకుంటూ వస్తున్నాం అన్నారు.రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలను అన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ స్కిల్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని నడిపిస్తుంటే బీఆర్ఎస్ దుబాయ్ వేదికగా విద్వేషపు వాట్సప్ యూనివర్సిటీని నడిపిస్తున్నదని

